సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - నాతవరం: రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ అన్నారు. సోమవారం నాతవరం మండలం జిల్లేడుపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రైతులకు సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని చెప్పారు. రైతులు ఈ సదస్సుల్లో తమ సమస్యలపై వినతులు అందిస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నామన్నారు. ఈ సందర్భంగా ఈ సదస్సులో వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ లాలం వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదానీ అవినీతికి కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - నర్సీపట్నం: రాష్ట్రంలో అవినీతి అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ధర్నా నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ ఆదానీతో గత రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, ఈ అవినీతి కుంభకోణంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ శాఖల బడ్జెట్ పక్కదారి లేకుండా దృష్టిలో పెట్టికొని అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయించి, విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దుచేసి, ప్రజలపై అధిక ధరలను తగ్గించి సమగ్రమైన పరిపాలన, హామీలను నేటి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐటీయుసీ నాయకులు ఎ.ఎల్.వి.రమణ, జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ, కామిరెడ్డి లక్ష్మి, మండల కార్యదర్శిలు మేకా భాస్కరరావు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, జోగిరాజు, సోడే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: ఆదోని గ్రూప్ కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోని క్యాపిటలిజంను ప్రోత్సహిస్తున్న మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని ఇందుకోసం జాయింట్ పార్లమెంటరీ ఏర్పాటు చేయాలని సీపీఐ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ లో సీపీఐ శ్రేణులు ధర్నా నిర్వహించారు. సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వైఎస్ భద్రం అధ్యక్షతన జరిగిన ధర్నాలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సన్యాసిరావులు

మాట్లాడుతూ ఆదాని అవినీతిని సమర్థిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మణిపూర్ హింసాత్మక ఘటనలపై పార్లమెంట్లో చర్చించాలని, బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించాలని, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు తలొగ్గి విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గమని వెంటనే వాటిని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెల్లూరి నాగరాజు, కోరుబిల్లి శంకర్రావు, ముక్కామల చిన్ని, కొండూరు వీరాచారి, మత్తుర్తి సూరిబాబు, కె.వి రమణ, నరాల శెట్టి సత్యనారాయణ, వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: ప్రముఖ అవినీతి పారిశ్రామికవేత్తగా ఆదాని అమెరికాలో న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో అవినీతి కేసు నమోదయిందని, అవినీతిపరులతో జరిపిన ఒప్పందాలను రద్దు చేసుకోవాలని సీపీఐ జిల్లా సమితి అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో గల సూపర్ బజారు వద్ద సోమవారం ప్రజా సంఘాలతో కలిసి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాట్లాడుతూ విద్యుత్ ఒప్పందాలు కోసం దాదాపు 2100 కోట్ల రూపాయలు, మన దేశంలో నాలుగు రాష్ట్రాల్లో అదాని లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయిని తెలిపారు. వాటిలో అత్యధిక భాగం ఆంధ్ర రాష్ట్రంలో 1750 కోట్లు రూపాయలు గత ప్రభుత్వాలలో ముడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తుందన్నారు. మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంట్లో చర్చ జరపాలని, సాయిధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించాలని, నిరుద్యోగం నిర్మించాలని ప్రజా సంఘాల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సత్యనారాయణ, బొబ్బిలి శంకర్రావు, ముడిసి తాతబాబు, ప్రసాదులు, సాయి, దోక్లా శివ గణేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల యూత్ అధ్యక్షుడిగా మాకిరెడ్డి

విశాలాంధ్ర - గొలుగొండ: వైసీపీ మండల యూత్ అధ్యక్షుడిగా పప్పు శెట్టి పాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి రామకృష్ణ నాయుడును నియమించడం పట్ల మండల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గొలుగొండ మండలం నూతన కార్యవర్గం, మండల కమిటీల ఎన్నిక నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో జరిగాయి. మాకిరెడ్డి రామకృష్ణ నాయుడును యూత్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని రామకృష్ణ అన్నారు.

బూరుగుపాలెంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - మాకవరపాలెం: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం మండలం డిప్యూటీ తహాశీల్దార్ సోమశేఖర్ అన్నారు. ఈ మేరకు సోమవారం బూరుగుపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని, సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుం టారన్నారు. ఈ సందర్భంగా రైతులు సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి, మాజీ టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్యవరంలో రూ.90 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని సత్యవరం గ్రామంలో రూ. 90 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, దేవవరపు రాజబాబు, చిక్కాల శ్రీను, చించలపు ప్రదీప్, చింతకాయల రాంబాబు, సర్పంచ్ సఖిలేటి రాము, ఎంపీటీసీ తమర్సి సత్యనారాయణ, ఏనుగు చిన్న, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 40 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: వాతావరణ ఆధారిత పంటల బీమా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం బ్రోచర్లను విడుదల చేసి మాట్లాడారు. మామిడి, వరి, మినుము, పెసర పండించే రైతులకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రీమియం చెల్లింపు వలన 2024-25 రబీ సీజన్‌కు బీమా వర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో ఇ - పంటలో నమోదు చేయుంచుకున్న రైతులందరూ 2024-25 సంవత్సరం పంటకు బీమా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుటకు అర్హులని ఆమె పేర్కొన్నారు. దీనిని గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకుల వద్ద తీసుకున్న పంట నమోదు పత్రం, ఆధార్ కార్డు కాపీ, బ్యాంకు అకౌంట్ కాపీ, 1బి/పట్టాదారు పాస్ పుస్తకం కాపీతో సహా ఇన్సురెన్స్ ప్రీమియం మామిడిపంటకు ఎకరానికి 2200 రూపాయలు చొప్పున, మినుము పంటకు 300 రూపాయలు చొప్పున, పెసరపంటకు 300 రూపాయలు చొప్పున డిసెంబరు 15వ తేదీలోగా, వరి పంటకు ఎకరానికి 630 రూపాయలు చొప్పున డిసెంబరు 31వ తేదీలోగా దగ్గరలో ఉన్న మీ-సేవా కేంద్రంలో ప్రీమియం చెల్లించాలన్నారు. సందేహాలు ఉంటే భీమా కంపెనీ క్లస్టరు మేనేజరు ఫోన్ నెంబరుకు 9951142337 సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖాధికారి జి.ప్రభాకరరావు, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, లీడ్ జిల్లా మేనేజరు (ఎల్‌డిఎం) కె.సత్యనారాయణ, టాటా ఎఐజి ఇన్సూరెన్స్ క్లస్టరు మేనేజరు పి.అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల బారిన పడొద్దు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని సంకల్పంతో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై వచ్చే అనర్థాల పట్ల చేపడుతున్న అవగాహన సదస్సు నిర్వహణలో భాగంగా మండలంలోని తురకలపూడి జడ్పీ హైస్కూల్లో స్థానిక ఎస్సై ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, అధ్యాపకులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలంధ్ర - అచ్యుతాపురం: రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు అనకాపల్లి జిల్లా నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు రగ్బీ నేషనల్ కోచ్ కూండ్రపు వెంకట్ అన్నారు . సోమవారం పోలీస్ గ్రౌండ్, భోగాపురం క్రీడా ప్రాంగణంలో పల్నాడు జిల్లా ఫిరంగిపురంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసామన్నారు. అండర్ 15కు ఎంపికైన బాలురు, బాలికల జట్లకు పన్నెండు మంది ఎంపికతో మరో ఇద్దరు స్టేండ్ బైలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తారన్నారు.

ఏపీఐఐసీ పెండింగ్ ప్యాకేజీలు ఇప్పించండి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఏపీఐఐసీ పెండింగ్ ప్యాకేజీలు ఇప్పించాలని ఎంపీటీసీ మేరుగు అరుణ అప్పలనాయుడు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను కోరారు. సోమవారం ఎమ్మెల్యే కార్యలయంలో ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. పూడిమడక ఏపీఐఐహీ పైప్ లైన్ విషయంలో మత్స్యకారులను నమ్మించి మోసం చేయడం వలన వైసీపీ పూడిమడకలో అధోగతి పాలైందని, కూటమి ప్రభుత్వంలో అయినా ఏపీఐఐసీ పెండింగ్ ప్యాకేజీ అందజేసి మత్స్యకారులను ఆదుకోవాలన్నారు.

నేటికీ కూడా ఏపిఐఐసి ప్యాకేజీ 1,25,000 సుమారు 500 మందికి అందలేదని, వారందరికీ ప్యాకేజీ ఇప్పించాలన్నారు. పూడిమడక యువతకు ఉద్యోగాలు విషయంలో సెజ్ లో గల అన్ని కంపెనీలు వివక్షత చూపుతున్నాయని, కంపెనీల యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లి యువతకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు.

మరో తుఫాన్‌తో అన్నదాతల గుండెల్లో గుబులు

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఇటీవల వచ్చిన ఫంగల్ తుఫాను ముగియక ముందే భారత వాతావరణ శాఖ మరో బాంబు పేల్చింది. ఈనెల 10,11,12వ తేదీల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని ప్రకటన వెలువడటంతో అన్నదాతలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే పొలాల్లో కోసిన వరి పనలు పూర్తిగా ఆరకముందే కుప్పలు పెడుతున్నారు. ఏ సమయంలో ఎటువంటి చిరుజల్లులు వచ్చినా ఏడాది పడిన కష్టమంతా వృధా అయిపోతుందని కంగారు పడతున్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను తెలియజేస్తున్నా, గ్రామాల్లో కొందరు కోసిన వరి పనలను ఒడ్డుకు చేర్చు కోలేకపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం కూలీలు దొరకని పరిస్థితి కనిపిస్తోంది. అందరికీ ఒకేసారి డిమాండ్ ఏర్పడటంతో వేలకు వేలు ఖర్చు చేద్దామన్నా కూలీలు కొరత ఉంది. కొందరు రైతులు పొలాల్లోనే చిన్న చిన్న కుప్పలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రస్తుతం తుఫాను గండం ఉన్న దృష్ట్యా పండిన వరి పంటను కోయకుండా వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పొలాల్లో వేసిన చిన్న చిన్న వరి కుప్పలపై వర్షం నీరు పడకుండా టార్పాలిన్ వేసుకోవాలన్నారు. అక్కడక్కడ పడిన వర్షపు జల్లులకు గింజ తడిసినా , తడిసి మొలక రాకుండా లేదా రంగు మారకుండా ఉండాలంటే 50 గ్రాముల కళ్ళు ఉప్పు లీటర్ నీటికి కలిపి వరి పనలు తడిచే విధంగా పిచికారి చేయమని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఎక్కడైనా నీరు నిలువ ఉండిపోతే ఆ నీరు బయటకు పోయే విధంగా ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - నక్కపల్లి: రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తహాశీల్దార్ నరసింహమూర్తి అన్నారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ సదస్సు ఉద్దండపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు పట్టాదారు పాస పుస్తకాలు, ఆన్లైన్ సమస్యలపై వినతులను స్వీకరించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను 15 రోజుల్లోగా విచారణ చేసి పరిష్కారం చేస్తామని తహాశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నపాలెంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని అయ్యన్నపాలెం రెవెన్యూ గ్రామంలో సోమవారం జరిగిన రెవిన్యూ సదస్సులో భూ సమస్యలపై 10 అర్జీలు అందినట్లు స్థానిక డిప్యూటీ తహాశీల్దార్ సీహెచ్.అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మ్యుటేషన్ చేయాలని 4 అర్జీలు, ఆన్‌లైన్ సబ్ డివిజన్ చేయాలని 6 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుదిరెడ్ల లక్ష్మి, కనకరాజు, ఆర్.ఐ వీరయ్య, అయ్యన్నపాలం వీఆర్వో ఎం.గోవిందరావు, వంగలి-2 వీఆర్వో ఎస్.కామరాజు, మల్లనాయుడుపాలెం వీఆర్వో కె.శేఖర్ రావు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి: శ్రీపాద

విశాలాంధ్ర - నక్కపల్లి: రెండు తెలుగు రాష్ట్రాలు సహా మొత్తం 6 రాష్ట్రాల్లో ఏటా లక్షలాది మంది భక్తులు భవానీ దీక్షలు చేపడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అఖిల భారత భవానీ వ్యవస్థాపక గురుపీఠం, ఆల్ ఇండియా భవానీదీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు శ్రీపాద సత్య భాస్కర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఆదివారం ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు లంకా గణేశ్ నియమించారు. ఈ మేరకు శ్రీ పాద సత్య భాస్కర ప్రసాద్ సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో సైతం వేలాదిమంది నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఇతరుల సాయం లేకుండా, సొంత డబ్బులతో ఇంటిల్లిపాది భవానీ దీక్షలు చేపడుతున్నారని చెప్పారు. అటువంటి దీక్షాపరులు, గు రుభవానీల సంక్షేమం కోసం, కష్టకాలంలో వారిని ఆదుకోవడం కోసం ట్రస్ట్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. త్వరలో అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహిస్తామని' చెప్పారు. ఇదే సమయంలో భవానీ దీక్షా ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలకు భంగం కలగకుండా కృషి చేస్తామని, ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి ట్రస్ట్ సెంట్రల్ కమిటీ సభ్యులు తీసుకెళ్లినట్లు ప్రసాద్ చెప్పారు.

డెక్కన్ పరిశ్రమ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కేశవరం గ్రామం సమీపంలో డెక్కన్ పరిశ్రమ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేశవరం గ్రామానికి చెందిన మేడిశెట్టి నాగేశ్వరరావు (65) సైకిల్‌పై వెంకటనగరం రోడ్డులో పొలం వెళ్తుండగా డెక్కన్ పరిశ్రమ నుండి బయటకు వస్తున్న బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఎం 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 20, 21, 22 తేదీల్లో నర్సీపట్నంలో జరిగే సీపీఎం 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి ఇరటా నరసింహమూర్తి కోరారు. ఈ మేరకు సోమవారం మాడుగుల బస్ కాంప్లెక్స్ వద్ద మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహమూర్తి, మండల నాయకురాలు కె.భవాని మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ మహాసభలను జయప్రదం కోసం ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మహాసభల్లో నూతనంగా ఏర్పడ్డ అనకాపల్లి జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయాలని, సుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలని, జీడి పంటకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఇటువంటి సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఘాటీలు, పి.జగన్నాధరావు, ఎం.అప్పారావు, వి.అయ్యప్ప, సిహెచ్.సత్యనారాయణ, కే.నూకరాజు పాల్గొన్నారు.

కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

తహాశీల్దార్ కార్యాలయం వద్ద నారాయుడుపాలెం గ్రామ ప్రజలు ధర్నా

విశాలాంధ్ర - మునగపాక: మండలంలోని నారాయుడుపాలెం గ్రామం సర్వే నెంబర్ 100/7లో కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని కబ్జాదారుడు కోన అచ్చియ్య నాయుడు బారినుండి కాపాడి గ్రామ అవసరాలకు అనుగుణంగా కేటాయించాలని కోరుతూ నారాయుడుపాలెం గ్రామ ప్రజలు మునగపాక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు 0.80సెంట్లు ప్రభుత్వ భూమి గ్రామ అవసరాలకు అనగా కళ్యాణ మండపం, రైతు బరోసా కేంద్రం, ఏఎన్ఎం సబ్ సెంటర్, గ్రంధాలయం వంటి నిర్మాణాలు చేపట్టవలసి వుందన్నారు. ఇప్పటికే వీటి నిర్మాణాలకు పంచాయితీ తీర్మానాలు చేసి శాసన సభ్యులు సుందరపు విజయకుమార్‌కి, పార్లమెంటు సభ్యులు సిఎం రమేశ్‌కు విన్నవించుకోవడం జరిగిందని, అందువలన సదరు భూమిని కాపాడ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నారాయుడుపాలెం గ్రామ పెద్దలు, సర్పంచ్ కరుకొండ వెంకటరాజు, కొయ్య చక్రం, కొయ్య రమణ, ఎర్ర రాము, కొయ్య సేసు,దాసరి సంతోష్, దాసరి గోపాల కృష్ణ, మొల్లి సంతోష్, నెల్లి పోతురాజు, కాకర రాజు, యలమంచిలి గోవింద, సబ్బి శ్రీనివాస్ యాదవ్ , కందిపల్లి అప్పలరాజు, కర్రిశ్రీను కే.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

Service No. 15315823H, Rank Ex. HAV, GANDEPALLI V.A.RAJU S/o G. RAMA RAO Respondent at D.No. 6-4-4/1 Velpula Street, Near Shiva layam, Anakapalli Mandal & District. A.P. 531001. In my Army service records my wife name wrongly noted, "**LAVANYA**" (Old Name) Instead of "**GANDEPALLI LAVANYA**" (New Name) that I shall at all times Hence of the in all records deeds and writ-ing and in all Tran sactions called are "**GANDEPALLI LAVANYA**" (New Name).

కేపీ అగ్రహారం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని కేపీ అగ్రహారం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమాన్ని మండలం ఎంపీటీసీల పోరం అధ్యక్షులు దేవర అప్పారావు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలుకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలను ఏర్పాటు చేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు కోటమి నాయకులు అద్దూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు

చింతలపాలెంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని చింతలపాలెం గ్రామంలో సోమవారం తాసిల్దార్, ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో శ్రీనివాసరావు మాట్లాడుతూ భూమి యొక్క విస్తీర్ణం తక్కువ నమోదైన పేరు ఇతర వివరములు తప్పుగా నమోదైన సర్వే నెంబరు తప్పుగా నమోదైన వెబ్ ల్యాండ్ పాస్ బుక్ నందు ఫొటో తప్పుగా పడిన డిఎల్ఆర్ నందు భూమి హక్కుదారులు కాకుండా కౌల్టర్ పేరు నవోదయ రీ సర్వే కాకుండా ఉన్న మరియు భూమి కి సంబందించిన ఏ ఇతర సమస్యలైనా అప్లికేషన్ పెట్టుకుని ఎకనాలజ్మెంట్ తీసుకోవాలని వీటిని ఇరవై రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే యర్ రామారావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ ,సెక్రటరీ ప్రేమ్ కుమార్, విఆర్ఓ నాయుడు బాబు, సచివాలయం సర్వేయర్ ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ బల్ల అప్పలకొండ ,మాజీ సర్పంచ్లు కర్రి దుర్గానాయుడు ,మేడిశెట్టి వెంకటరమణ , మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు కోన రమణ ,మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆనాల తాతీలు నాయుడు, కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను,కోన అబ్బాయి నాయుడు, కాపుశెట్టి శివ, మజ్జి బాల ,నల్లం అచ్చియ నాయుడు, పూడి మణికంత ,పోతిన నాయుడు, భోజ తాతజి ,కుటమీ నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి రూ. 2 లక్షల 30 వేలు విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత, కోకో కోలా డ్రింక్స్ డిస్ట్రిబ్యూటర్, టిడిపి పెందుర్తి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బోకం సత్యనారాయణ రూ.2,30,000 (రెండు లక్షల 30 వేలు రూపాయలు) శివాలయం ఫ్లోరింగ్ వేయడానికి తన వంతు ఆర్థిక సహాయం సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా బోకం సత్యనారాయణ కి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెద్దం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, చింతల శ్రీను, కోన సోమేశ్వరరావు, కొల్లి కృష్ణ ,ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ధ్యాన దినోత్సవం తీర్మానం హర్షదాయకం ...

విశాలాంధ్ర-చోడవరం : ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని డిసెంబర్ 21వ తేదీన జరుపుకోవాలని భారత్, శ్రీలంక, నేపాల్, మెక్సికో వంటి వివిధ దేశాల తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా హర్షణీయమని ఏపీ స్టేట్ యోగ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు, చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం గురువు పుల్లేటి సతీష్ అన్నారు. స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ యోగ భూమి, జ్ఞానభూమి అయిన భారతదేశానికే ఈ విషయం గర్వకారణం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా శారీరక, మానసిక, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఈ నెల 21 న జరగబోయే అంతర్జాతీయ యోగా ధ్యాన దినోత్సవం సందర్భంగా ఏపీ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీలో ఉచిత ధ్యాన శిక్షణ శిబిరాలు నిర్వహించినట్లు తెలియజేశారు. వివరాలకు 9291276900 మొబైల్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

4 లీటర్లు నాటసారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల దేవరాపల్లి మండలం గరిసింగి గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా నాలుగు లీటర్ల నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేశామని తెలిపారు. నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తిని అనకాపల్లి కోర్టుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కె. పాపు నాయుడు, ఎస్సైలు కె. హనుమంతు, శేఖరం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల కష్టాలను తీరుస్తా-వారికి అండగా నిలుస్తా

- ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా

అర్జీదారులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ భరోసా

విశాలాంధ్ర-మునగపాక: సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా,వారికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ భరోసానిచ్చారు.ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు.రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆయన సోమవారం జనవాణి నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగా ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు.మునగపాక మండలం నుండి వందలాదిమంది ప్రజలు కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.సుమారు 300 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు, కుటుంబ సమస్యలు,కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి.ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి,పరిష్కరిస్తామని ఆమె చెప్పారు.కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు.జిల్లా అధికారులతో పాటు యలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

-110 గంజాయి స్వాధీనం

- డీఎస్పీ ఎం శ్రావణి

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లాలోని రావికమతం మండలం కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు డి.ఎస్.పి ఎం. శ్రావణి తెలిపారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ.. కొత్తకోట పోలీసులకు వచ్చిన సమాచారంతో సోమవారం దొండపూడి చెకోపోస్టు వద్ద (కళ్యాణపులోవా రిజర్వాయర్ వైపుకు వెళ్ళే దారిలో) చెకింగ్ నిర్వహించారు. ఆ సమయంలో కే ఏ19ఏం జే 5816 నంబర్ గల స్విఫ్ట్ కారును తనిఖీ చేయగా 110 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులను, కారును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఒకరు కేరళ రాష్ట్రం కాసరగోడ్ జిల్లాకి చెందిన వ్యక్తి కాగా ఇద్దరు కర్ణాటక రాష్ట్రం పుట్టూరు ఉపజిల్లా కు చెందిన వారిగా గుర్తించినట్లు తెలిపారు. వారిని ప్రశ్నించినప్పుడు, గంజాయి వ్యాపారం గురించి తెలుసని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి తరచుగా వస్తూ, పాడేరు ప్రాంతంలోని ఒక వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా, వారు ?2,50,000/- చెల్లించి పాడేరులోని వ్యక్తి నుంచి 110 కేజీల గంజాయిను కొనుగోలు చేశారు. ఆ గంజాయిని తజంగి చింతపల్లి-బుసిలికోట కొండ ప్రాంతం గుండా కూలీల ద్వారా మోసుకుని కళ్యాణపులోవా రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి తీసుకువచ్చి, కారులోని డిక్కీలో దాచి వస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు.వారు గంజాయిని వారి స్వస్థలానికి తీసుకెళ్లి1 కేజీ 0.5 కేజీ ప్యాకెట్లుగా విక్రయిస్తూ, ప్రతి కేజీ ?8,000/- ధరకు అమ్ముతారు. బహిరంగ మార్కెట్లో ఈ గంజాయి విలువ ?11,00,000/- గా ఉందని తెలిపారు. అంతేకాక, ఎ-1 , ఎ-2 గంజాయి వ్యాపారం , ఇతర క్రిమినల్ కేసుల లోనూ నేర చరిత్ర కలిగిన వ్యక్తులని గుర్తిం చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, గంజాయి వ్యాపారా నికి పాల్పడే నేరస్తులు ఏజెన్సీ నుండి మైదాన ప్రాంతాలకు కాలి బాట దారులు ఉపయోగిస్తున్నారని ప్రధాన రహదారులలోని చెక్ పోస్టులు సమర్థవంతంగా పనిచేస్తున్నందువల్ల, ఈ కాలి బాట దారులపై నిఘా పెంచడం జరిగిందన్నారు. అన్ని కాలి బాటదారులను గుర్తించి, డ్రోన్ పర్యవేక్షణ, మానవ సమాచార వనరులు, ప్రత్యేకంగా చెకింగ్ నిర్వహించడం ద్వారా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలను పరిశీలిస్తున్నారు. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటుమూడు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, ?4,050/- నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు.

ఎటువంటి భూ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి

తహసీల్దారు లక్ష్మీ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కాని భూములను ఆన్లైన్ చేయడం కొరకు అదేవిధంగా ఎటువంటి భూ సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని కెపి అగ్రహారం గ్రామంలో మండల తహసీల్దారు ఎం లక్ష్మీ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఎటువంటి భూ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు వివరించారు కార్యక్రమంలో మండల ఎంపీటీసీలు పోరం అధ్యక్షుడు దేవర అప్పారావు గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు టిడిపి నాయకులు అద్దూరి శ్రీనివాసరావు తో పాటు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు

పిజిఆర్ఎస్‌కు 194అర్జీలు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 194 వినతులు అందజేసారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీచేసారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా, పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వితంతు పెన్షన్ ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్ ను పునరుద్ధరించాలని మండలంలోని తైపురం గ్రామానికి చెందిన నేరేడుమల్లి దుర్గ కోరు తున్నారు గత 18 సంవత్సరాల నుండి తనకు పెన్షన్ అందుతుందని తన భర్త పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూ చనిపోవడం వలన తనకు పోలీసు శాఖ నుండి 14 వేల రూపాయలు పెన్షన్ మంజూరు అవుతుందనే కారణంతో గత ప్రభుత్వంలో వితంతు పెన్షన్ 2021 వ సంవత్సరంలో తొలగించారని తనకు రైస్ కార్డు కూడా తొలగించడంతో ఇద్దరు పిల్లలతో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తన పట్ల ప్రభుత్వం ఉదాసీనతంగా వ్యవహరించడం తగదని కూటమి ప్రభుత్వమైన సరే తనకు న్యాయం చేయాలని కోరారు

డిగ్రీ కళాశాల విద్యార్థికి బాక్సింగ్ లో బంగారు పతకం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బిఎస్సి కంప్యూటర్ సైన్స్ చదువుతున్న కండిపల్లి యశ్వంత్ అనే విద్యార్థి విశాఖ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగలో పాల్గొని బంగారు పథకాన్ని సాధించినట్లుగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి సీతాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తారీఖున ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో విశాఖ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ లో 54 కేజీల విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు.ఇటువంటి పతకాలను విద్యార్థులు సంపాదించడం వలన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు పొందవచ్చునన్నారు. అలాగే డిగ్రీ కళాశాలకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. యస్వంత్ బాక్సింగ్ క్రీడలో ఉన్నతమైన పతకాలను సాధించాలని కోరుతూ, కళాశాల విద్యార్థులకు ఈ క్రీడ పైన తర్ఫీదు ని ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థిని అభినందించారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్ ,ఎం వి రామకృష్ణ, కంప్యూటర్ అధ్యాపకులు గణేష్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త డాక్టర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ 2వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయం రెండవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.అందులో భాగంగా సుందరపు కొండబ్బాయి వారి కుటుంబ సభ్యులు సుందరపు వెంకట కాసుల బాబు(పాలసంఘం అధ్యక్షులు)ఆర్థిక సహాయంతో మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ,మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు,ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు,కరణం రామకృష్ణ,పందూరి కనక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

విశాలాంధ్ర-మునగపాక : మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మృతి చెందిన తల్లికి దహన సంస్కారాలు కుమార్తె నిర్వహించడం విశేషం. గ్రామానికి చెందిన భీమరశెట్టి లక్ష్మి (80) సోమవారం మృతి చెందారు. లక్ష్మి కి ముగ్గురు కుమార్తెలు. కుమారుడు లేకపోవడంతో మునగపాక కు చెందిన పెద్ద కుమార్తె కాండ్రేగుల సత్యవతి తల్లికి తలకొరివి పెట్టగా అల్లుళ్లు అత్త పాడె మోయడం విశేషం.

ఎం అలమండ గ్రామంలో

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జేసీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో ఎం.అలమండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని రైతులకు ఇబ్బంది కలగకుండా కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 72 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామని, ఒక్కో కేంద్రానికి ముగ్గురు చొప్పున తాత్కాలిక సిబ్బందిని నియమించామని వివరించారు. కంప్యూటరీకరణ, ట్రాక్ షీట్లు, మిల్లులకు ధాన్యం తరలింపు, తేమ శాతం తెలుసుకోవడంపై సిబ్బందికి అవగాహన కల్పిస్తూ, శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రైతులు వారికి నచ్చిన మిల్లులకు ధాన్యం ఇచ్చుకోవచ్చని వివరించారు.ఏమ్,ఎల్ ఎ బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్ కార్యాలయం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమును కూడా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయుటకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.